

సోమవారం | 14 | జులై | 2025 ◆ పేజీలు : 3




## నేడు 3.54 లక్షల కుటుంబాలకు
# కొత్త రేషన్ కార్డులు పంపిణీ

- పదేళ్లలో ఒక్క కార్డు కూడ ఇవ్వకుండా కాలయాపన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం...
- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల లా నడిపిస్తుంది. రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి.

**నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3.54. లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ సోమవారం సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఆదివారం పర్యటించారు. మండలం లోని సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. . కోనాయిగూడెం లో సీసీ రోడ్లు కు, మంగాపురంతండా లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు... గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల గా నడిపిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు చెప్పినా వాటిని

మిగతా 2 లో...





## రైతులకు అండగా...
# ఇందిరమ్మ ప్రభుత్వం

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**నేలకొండపల్లి, జులై 13 ప్రజా జ్యోతి :** రైతులకు అన్ని వేళలా ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలోని వ్యవసాయ భూముల వద్ద పర్యటించి పల్లె ప్రజల జీవనశైలిపై పరిశీలన చేశారు. మంత్రి, మొదటగా పెసర పంట పొలాలను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వరి నాటుతో కూడిన కూలీలను పొలాల్లోనే కలసి, వారి జీవన స్థితిగతులపై చర్చించారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు, వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరంగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

మిగతా 2 లో...

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ
- ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ)

మిగతా 2 లో...

# గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందాలి... ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గర పడుతుండటంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ముఖ్య నాయకులకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు గడప గడపకు సంక్షేమం పథకం అందేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకం అందని వారికి కచ్చితంగా అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, గ్రామంలో ఎంతమందికి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో,



వివరాలు తీసుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం

మిగతా 2 లో...

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందాలి... ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి...)
ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి గాని, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి పూర్తిగా పరిష్కరించాలని తెలియజేశారు. సోమవారం నుండి మూడు రోజుల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేసుకొని ఆ కమిటీ వివరాలను స్థానిక శాసన సభ్యులు లేదా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తెలియజే యాలని అన్నారు. ఈ విషయాలను మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గరుండి పరిశీలించాలని కోరారు.

## రైతులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం...

(మొదటి పేజీ తరువాయి...)
ఇది కేవలం పంట స్థితిగతుల పరిశీలన మాత్రమే కాదు, పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వేతన హక్కు వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు అందిస్తుందని అన్నారు. కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతు భరోసా మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేల కొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయ అధికారిణి రాధ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు వున్నారు.

## సోమిరెడ్డి ను పరామర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి,జూలై13(ప్రజాజ్యోతి):** వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత,జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి ఇటీవల పాము కాటుకు గురై,అనారోగ్యం పాలయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వాళ్లు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,చల్లగుళ్ళ నరసింహారావు, వెల్ది జగన్మోహన్ రావు,తక్కెళ్లపాటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, జూలై 13ప్రజా జ్యోతి:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి ఆదివారం పలు గ్రామాలలో పర్యటించి పలువురును పరామర్శించారు. ఆరెగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పలువురు కార్యకర్తలను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, షేక్ హుస్సేన్. శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, లింగం యలమంద, దాసరి ఉదయ్. మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# నేడు 3.54 లక్షల కుటుంబాలకు
# కొత్త రేషన్ కార్డులు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)
అమలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. నాలుగు విడతలలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. అనాటి ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాంతం లో మంచి వర్షాలు పడ్డాయన్నారు. కృష్ణా జలాలు కూడ త్వరలోనే వస్తాయని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా సీఎం ప్రకటించిన సంకల్పాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు



తాగునీటి ప్రాజెక్టులను వేగంగా అమలు చేస్తుందని అన్నారు. మండలం లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీఫ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అంజిని, రావెళ్ల కృష్ణారావు, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, యడవల్లి నాగరాజు, రాయపూడి నవీన్, పెంటమళ్ల పుల్లమ్మ, బొందయ్య, కొమ్మినేని పుష్పావతి, పాకనాటి కన్నారెడ్డి, కడియాల నరేష్. గరిడేపల్లి రామారావు, కొమ్మినేని విజయ్బాబు, కొచ్చేర్ల శ్రీనివాసరావు. `సూరపల్లి రామారావు , భూక్య సీతనాయక్, రాధాకృష్ణమూర్, గోబ్రియా , కోటేశ్వరరావు , చిన్న నాయక్, ధరావత్ బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ, అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు. ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య, మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టాఫర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ, తునికిపాటి చారి,అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్, కార్యదర్శులుగా అంబాల రామారావు, అంగిడి బిక్షం, కొత్త వెంకట రెడ్డి, ఉల్లంగి పద్మ,షేక్.అబ్జల్, ఉల్లోజు వెంకన్న, రామాంజనేయులు, జంపని అంజయ్య, బొల్లికొండ పాపయ్య,కుక్క సత్యం, వడిత్యా రాజేష్ నాయక్, చెరుకూరి శ్రీలక్ష్మి, కాలింగ్ గురువయ్య, మందడి వెంకటేశ్వర్లు,కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని, ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు.చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి.. దిక్కులేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని,స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా అని సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు. కత్తి మనవాడి చేతిలో ఉంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని, కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని, డబ్బు మనదైతే.., ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టి పోయారని సోమయ్య ఆరోపించారు. కెసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే.., రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని,రానున్నరోజుల్లో మూసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయడని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.., తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార్ఖండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని, స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తూడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు.మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే.. మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని, గడ్డిపోచల్లా తీసిపారేయకండని గడ్డిపోచలన్నీ ఏకమైతే.. ఏం జరుగుతుందో చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు.సామరస్యంగా,సౌమ్యంగా అడుగుతున్నాం. ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని, ఇప్పటిదాకా సంయమనం పాటించామని, తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో ఎలా తిరుగుబాటు చేశారో.. ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్యా హితవుపలికారు.

# పాఠశాల నుండే విద్యార్థులు విద్యా నైపుణ్యాలు పెంచాలి

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

**తల్లాడ(వైరా), జూలై 13 ( ప్రజా జ్యోతి న్యూస్):** వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్టిక్ గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమం లో భాగంగా లక్ష మంది విద్యార్థులను కలిసి వారి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నూతన లయని స్టిక్ ఇయర్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్రైనర్స్ వర్క్ షాప్ ను కార్యక్రమం ముఖ్య అతిథి ఫాస్ట్ జిల్లా గవర్నర్ డిస్టిక్ మోనిటరీ యూత్ ఫోర్స్ లీడ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం ఆదివారం చేపట్టారు. కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుండే విద్యార్థులు విద్య నైపుణ్యాలను పెంచాలని ఉద్దేశంతో లక్ష మంది విద్యార్థులను కలిసి వారికి అవగాహన కల్పించాలని యు వ వికాస కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ యువ వికాస్ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు దారా కృష్ణారావు సిహెచ్ వి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గవర్నర్ మదన్ మోహన్ రేపాల తీసుకున్న ఒక మంచి కార్యక్రమం అని యువత మోటివేషన్ కు ఇటువంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్స్ చలువాది నగేష్ సాతులూరి సత్యనారాయణ




జిల్లా క్రియో క్యాబినెట్ విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శామ్ బాబు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా జి ఈ టి కోఆర్డినేటర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి రీజియన్ సెక్రటరీ జిల్లా ఎడిటోరియల్ బోర్డు అసోసియేటెడ్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ లు చింతోజు నాగేశ్వరావు పెనుగొండ రమేష్ బెల్లంకొండ శ్రీనివాసరావు పల్లె వెంకటేశ్వర్లు దోబగుంట్ల దుర్గారావు కురిచేటి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు వెలిడి జగన్ మోహన్ రావు జంగా సత్యనారాయణ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ భూమేష్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూత ల బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి



**నేలకొండపల్లి, జులై 13 ప్రజా జ్యోతి:** క్రీడలలో యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో మంత్రి శ్రీనివాసరెడ్డి క్రికెట్ కిట్ లను ఆదివారం క్రీడా కారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రీడాకారులను వెలికి తీసేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో క్రీడల నిర్వహాణ కు పూర్తి సహాయ సహాకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారిలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించి ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా క్రీడల వైపు దూసుకెళ్లాలని సూచించారు. క్రీడాకారులు గా మంచి గుర్తింపు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సీత్యానాయక్, గోబ్రియా, ధీరావత్ రాధాకృష్ణమూర్తి,కోటేశ్వరరావు, భూక్యా చీనా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీచందర్ రెడ్డిను కలిసిన బోయిన వేణు.



**నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది.ఖమ్మం జిల్లా పర్యటనకు హాజరైన జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచందర్ రెడ్డిను ఖమ్మంలో ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జిగా నియామకమైన చల్ల వంశీచందర్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హోంగార్డ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, జులై 13 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య అల్లుడు హోంగార్డ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం గ్రామంలోని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతినేని చలపతిరావు, ఇంజం కృష్ణార్జునరావు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## శశిధర్ దశ దిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన : సండ్ర

**బి అర్ ఎస్ నాయకులు శ్రీరంగం కుటుంబ సభ్యులను పరామర్శించిన : సండ్ర**





కల్లూరు జూలై 13(ప్రజా జ్యోతి): కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖాన్ ఖాన్ పేటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మోదుగు జమలయ్య చిన్న కుమారుడు మోదుగు శశిధర్ (సాఫ్ట్ వేర్ ఉద్యోగి) గత 13 సంవత్సరాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తూ ఇటీవల అనారోగ్య కారణంతో అకాల మృతి కి గురికాగా వారి నివాస గృహంలో జరిగిన దశ దిన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బి అర్ ఎస్ నాయకులు పలగాని శ్రీరంగం తల్లి పలగాని నాగేశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా,సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,బి అర్ ఎస్ నాయకులు మేకల కృష్ణ,పోట్రూ కిరణ్, కొరకొప్పు ప్రసాద్,కాటేపల్లి రజనీకాంత్,మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్,అజ్మీర జమలయ్య,కొటికలపూడి కళ్యాణ్ కిషోర్,కట్టా అర్లప్ప,నల్లగట్ల కోటేశ్వరరావు,భానోత్ కృష్ణ, ఇర్ఫాన్,దనేకుల నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,యంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటీ వెంకటేశ్వర్లు,పాలడుగు శంకరరావు,మౌర్య,బొక్కా వెంకటేశ్వర్లు, భూక్యా వీర ప్రసాద్ (డాన్) ,ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, నల్లగట్ల వేణు,ఏసు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులే పల్లెల ప్రగతికి పట్టు గొమ్మలు.

- సమస్యల పరిష్కారానికి పోరాటాలు శరణ్యం.. జాజిరి శ్రీనివాస్.



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి):** చెమటోడ్చి శ్రమించే శ్రామికవర్గం తమ సమస్యల పరిష్కారం కోసం పాలకుల విధానాలపై, కార్పోరేట్ శక్తులపై పోరాటాలు చేయడమే శరణ్యమని అప్పుడే సమస్యలు పరిష్కారం చేసుకొని హక్కులను రక్షించుకోవచ్చని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో వనపర్తి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ అనుబంధ తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు నిరంతరం నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగానే,గ్రామ పంచాయతీ కార్మికుల 04 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గ్రామ పంచాయతీ కార్మికుల డ్యూటీ చార్ట్ లో పొందుపరిచిన మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తి వేసి పనిలో వున్న వారందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.పంచాయతీలలో పాలకవర్గాలు మారినా పనిలో ఉన్న పాత వారినే కొనసాగించాలని,అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగపోగు రమణ,నునుగొండ చెన్నారావు,లంకా మారేష్,గార్లపాటి విజయమ్మ, భయ్యా రమేష్,భాస్కరరావు ,ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణ్,మారేశ్వరరావు, కేసపోగు కామేశ్వరరావు, రావు,ప్రజానాట్యమండలి నాయకులు ఐనంపూడి సనందనరావు,కండె సత్యం,భాస్కర్, కొండ వెంకటేశ్వరరావు, ఎండి అన్వర్ లతో పాటు 11 గ్రామాలకు చెందిన 36 మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం.



**నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి హామీ అమలు చేస్తుందని అన్నారు. మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్ల గా బీసీ రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం ఆర్టినెన్స్ తీసుకరానున్నదని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన బీసీలకు అన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం ను స్వాగతిస్తూ చేపట్టనున్న సంబురాలలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ అందించాలని కోరారు..

## తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కోడూరు నాగేశ్వరావు ప్రమాణస్వీకారం

- హాజరైన దారా కృష్ణారావు, మోహన్ రెడ్డి, కాపా మురళీకృష్ణ




**తల్లాడ, జులై 13 (ప్రజా జ్యోతి):** తల్లాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కోడూరు నాగేశ్వరావు ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రాత్రి తల్లాడలో ప్రమాణస్వీకారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఇన్సులేషన్ చైర్మన్ మాధవరెడ్డి యామాల, దారా కృష్ణారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ నూతన అధ్యక్షులు నాగేశ్వరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు సెక్రటరీగా నంబూరి కనకదుర్గ ప్రసాద్, కోశాధికారిగా అనుమోలు సర్వేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన సభ్యులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లగడపాటి ప్రభాకర్, దారా శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు, బెల్లంకొండ ఆంజనేయులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.